# సూర్య

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

మంగళవారం 06 ఫిబ్రవరి 2024

పేజీలు 8


## రాజ్యసభను నడిపిన విపిఆర్

### - అరుదైన ఘనత దక్కించుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి




**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోమవారం అరుదైన ఘనత దక్కించుకున్నారు. రాజ్యసభ చైర్మన్ కుర్చీలో ఆసీనులై , ప్యానెల్ వైస్ చైర్మన్‌గా సభను నడిపించారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం రాజ్యసభ ప్యానెల్ వైస్ చైర్మన్ హెూదాలో.. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ స్థానంలో కూర్చొని సభను సజావుగా నడిపించారు. 2018, ఏప్రిల్లో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేమిరెడ్డి ప్రభాకరెడ్డి పదవీ కాలం ఈ ఏడాది ఏప్రిల్ నెలతో ముగియనుంది. ఈ సందర్భంగా రాజ్యసభ్యులుగా ఆయన అందించిన విశేష సేవలకు గుర్తుగా రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ ప్యానెల్ వైస్ చైర్మన్‌గా ఇటీవల ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ రోజు ఆయన చైర్మన్ స్థానంలో ఆసీనులై సభను నడిపించారు.

## స్విమ్స్ ఆసుపత్రికి మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సును అందజేసిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్) :** రాజ్యసభ సభ్యులు, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 కోట్ల రూపాయల విలువైన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సును తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి విరాళంగా అందించారు. ఆదివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ పింక్ బస్సును టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డికి అందించారు. స్విమ్స్ ఆసుపత్రికి మూడు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులను అందిం చాలని తిరుపతి జిల్లా యంత్రాంగం టీటీడీని అభ్యర్థిం చింది. యంత్రాంగం అభ్యర్థన మేరకు ఈ విషయాన్ని గుర్తించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిగారు వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 కోట్ల రూపాయల విలువైన ఒక బస్సును ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. క్యాన్సర్ చికిత్సకు అవసరమైన

మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు

### - తిరుపతి ఎంపీ, సూళ్లూరుపేట స్థానానికి దరఖాస్తు

### - మరో మారు పోటీకి సై అంటున్న జర్నలిస్టు మధు



**నెల్లూరు, మేజర్ న్యూస్** కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ జర్నలిస్టు, కాంగ్రెస్ పార్టీ నేత డి మధుసూదన్ రావు పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో మరో మారు బరిలో దిగేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆయన విజయవాడ లోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తిరుపతి ఎంపీ, లేదా సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నారు. గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో మధుసూదన రావు సేవలందిస్తున్నారు. 2012లో పిసిసి కార్యదర్శిగా నియమితు లయ్యారు. 2014లో ఆయన కాంగ్రెస్ పార్టీ నుండి సూళ్లూరుపేట నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆయన ఓటమిపాలైనప్పటికీ పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. మాజీ ఎంపీ చింత మోహన్ తో కలిసి అనేక కార్యక్రమాలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆశా కిరణం రాహుల్ గాంధీ నిర్వహించిన జోడో యాత్రలో కూడా మధుసూదన్ రావు పాల్గొన్నారు.

**- పార్టీ కష్టకాలంలో పనిచేశా.. మధు**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్

మిగతా 2లో

## జిల్లాలో 10 పోలింగ్ కేంద్రాల మార్పునకు ప్రతిపాదన

### - జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్



**నెల్లూరు, (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్ :** ఓటర్ల సౌకర్యార్థం జిల్లాలోని 10 పోలీస్ కేంద్రాలను మార్పు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ వారి ఛాంబరులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ శిథిలమైన భవనాల్లో ఉన్న ఆత్మకూరు నియోజకవర్గంలో రెండు పోలింగ్ కేంద్రాలు, కోవూరు నియోజక వర్గంలో ఒక పోలింగ్ కేంద్రం, నెల్లూరు రూరల్ లో రెండు పోలింగ్ కేంద్రాలు, సర్వేపల్లి నియోజకవర్గంలో మూడు పోలింగ్ కేంద్రాలు, ఉదయగిరి నియోజకవర్గంలో రెండు పోలింగ్ కేంద్రాలు మొత్తం 10 పోలింగ్ స్టేషన్లను గుర్తించి అన్ని వసతులు గల సమీపంలోని ప్రభుత్వ భవనాల్లోకి

మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు

రాజశేఖర్ రెడ్డి మరణించాక కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు డి మధుసూదన్ రావు తెలిపారు.
అయినప్పటికీ పార్టీ మీద ఉన్న అభిమానంతో కష్టకాలంలో కూడా శక్తి వంచన లేకుండా పార్టీ పటిష్టతకు కృషి చేశానని చెప్పారు.
భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ మరింతగా పుంజుకుంటుందని, రానున్న రోజుల్లో పూర్వవైభవం రానుందని ఆశాభావం చేశారు.
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## అబ్దుల్ అజీజ్ ను కలిసిన కావ్య కృష్ణారెడ్డి





అజీజ్ ను నెల్లూరులోని హరినాథపురం లో గల వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గెలుపు దిశగా చేపట్టవలసిన చర్యల పై చర్చించారు. వారితో పాటు పమ్మిడి రవికుమార్ చౌదరి, రాజ్ కుమార్ చౌదరి ఉన్నారు.

### గెలుపు దిశగా చర్చలు

**నెల్లూరు,మేజర్న్యూస్:** కావలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా నియమితులైన దగుమాటి కావ్య కృష్ణారెడ్డి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్

## కావలి నియోజకవర్గం ప్రజలు మొత్తం కావ్య కార్యాలయంలో పండుగ వాతావరణంలో కేరింతల కొడుతున్న యువత.





**కావలి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులుఅచ్చెన్నాయుడు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డిని నియమించడంతో కావలి నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు, యువత, వ్యాపారస్తులు, అభిమానులు నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించారు. కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం కావ్య కృష్ణారెడ్డి కార్యాలయానికి భారీ సంఖ్యలో చేరుకొని ఆయనను శాలువలతో, పూలమాలతో సత్కరించి ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో ప్రతి గ్రామము, ప్రతి మండలం నుంచి వేలాది మంది కార్యకర్తలు, నాయకులు వచ్చి అక్కడే ప్రదేశం అంతా ఒక తిరునాళ్ళ జాతరగా జాతర ఏ విధంగా ఉంటుందో ఆ ప్రదేశం అంతా ఆ విధంగా తలపిస్తుంది, ప్రజలతో అనంతరం మహిళలు తీసుకొచ్చిన కేకులను కట్ చేస్తూ స్వీట్లు పంచుతూ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దోపిడీలకు, అరాచకాలకు, అక్రమాలకు



నిలయంగా కావలి నియోజకవర్గం మారిపోయిందని అంతేకాకుండా దొంగే దొంగ దొంగ అనే అన్న చందం కావలిలో ప్రస్తుత పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. కావలిలో భూ అక్రమలు భూ బకాసురులు దండాలు హెచ్చుమీరు పోయాయని సామాన్య మానవుడు కూడా ప్రశాంతంగా జీవించలేకపోతున్నారని ఆయన తెలిపారు. నన్ను గెలిపించడానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నా గెలుపుకి ఆయన కృషి బాటవేస్తారు అని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రజలతో మమేకమై వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. అనంతరం నియోజకవర్గంలో నుండి వచ్చిన ప్రతి మండలము నాయకులను, కార్యకర్తను, తమ అభిమానులను ఆప్యాయంగా పలకరిస్తూ ఉన్నారు

### ఎంపీడీవో కు బాలినేనిచే సన్మానం



**సీతారామపురం మేజర్ న్యూస్**మండల నూతన ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్ ను సోమవారం మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ బాలినేని ప్రవీణ్ మర్యాదపూర్వ కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. అనంతరం మండలంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు రకాల పనులపై ఎంపీడీవోతో సమీక్ష జరిపారు .ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఇవో పిఆర్డి భార్గవి, ఎంపిడిఓ కార్యాలయ అధికారి చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆసుపత్రికి మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సును అందజేసిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




3 కోట్ల రూపాయల విలువ గల బస్సును వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అందించడం అభినందనీయమన్నారు. దాతల సహకారంతో పేదలకు అత్యాధునిక వైద్య సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ పింక్ బస్సు మహిళల ఆరోగ్యాన్ని కాపాడటంతో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో తిరుపతి ఎంపీ గురుమూర్తి, జేఈవో సదా భార్గవి, స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్, క్యాన్సర్ ఆసుపత్రి ప్రత్యేకాధి కారి జయచంద్రారెడ్డి, ఇతర ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 10 పోలింగ్ కేంద్రాల మార్పునకు ప్రతిపాదన



మార్పు చేసేందుకు ప్రతిపాదించినట్లు చెప్పారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అంగీకారం తెలిపారు. అలాగే ఆత్మకూరు నియోజకవర్గం లోని నాలుగు పోలింగ్ కేంద్రాలు, ఉదయగిరి నియోజకవర్గం లోని ఒక పోలింగ్ కేంద్రానికి పేరు మార్చేందుకు ప్రతిపాదించినట్లు చెప్పారు.
భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాల మార్పుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లను నియామకం చేశారని, మిగిలిన వారు కూడా పూర్తిస్థాయిలో ఏజెంట్లను నియమించు కోవాలన్నారు. రాజకీయ పార్టీలతో ప్రతివారం సమావేశం నిర్వహిస్తున్నా మని వారు కోరిన ప్రకారం ప్రతి సమాచారం అందిస్తున్నామన్నారు.
తుది ఓటర్ల జాబితాకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో ఈఆర్వోలు, ఎన్నికల సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తులను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.
ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, వైయస్ఆర్సీపీ నుండి వై మురళీధర్ రెడ్డి, సురేంద్రబాబు టిడిపి నుండి ఎస్కే రసూల్, జలదంకి సుధాకర్, శివకుమార్ బిజెపి నుండి బి శ్రీనివాసులు, కాంగ్రెస్ నుంచి ఎ బాల సుధాకర్, బీఎస్పీ నుంచి శ్రీరామ్ పాల్గొన్నారు.

## ప్రమేయం లేదని సిబిఐ చెప్పింది..... ఇప్పుడేమంటారు సోమిరెడ్డి. ?




**ముత్తుకూరు, ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్)** కోర్టు ఫైళ్ళుచోరీ కేసు విషయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రమేయం లేదని సిబిఐ నిర్ధారణ చేయగా ఈ విషయంలో అసత్యపు ఆరోపణ చేసి అవాస్తవాలు మాట్లాడిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఏమి సమాధానం చెబుతారని ఇప్పుడేమీ అంటారు సోమిరెడ్డి అంటూ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూటిగా ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించగా మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్ మాట్లాడారు. తమ నాయకుడు కాకాణి ఎలాంటి మచ్చ లేకుండా బయటకు వచ్చారని దీని సాక్ష్యం సిబిఐ నిర్ధారణ చేయడమే అని అన్నారు. ఫైళ్ళు చోరీ కి సంబంధించిన విషయంలో ఇద్దరు ప్రధాన సూత్రధారులని మంత్రికి ఎలాంటి సంబంధం లేదని సిబిఐ న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సంఘటనలో మంత్రి కాకాణి కడిగిన ముత్యం లాగా బయటకు వచ్చారని వజ్రాన్ని ఎవరు ఏమి చేయలేరని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గర్నుంచి ఆయన తనయుడు నారా లోకేష్ వరకు విమర్శలు చేశారని ఇప్పుడు సమాధానం చెప్పాలన్నారు. ప్రజా జీవితంలో కాకాణికి ఎదురేలేదన్నారు. అనంతరం స్థానిక నాయకులు కే లక్ష్మణ్ రెడ్డి మాట్లాడారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చేసిన ఆరోపణలు ఏమాత్రం నిరూపణ కాలేదన్నారు. ఫైళ్లు చోరీ విషయంలో ఇద్దరు వ్యక్తులను సిబిఐ గుర్తించిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా మాజీ మంత్రి సోమిరెడ్డి నీచ రాజకీయాల మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, కృష్ణపట్నం ఉప సర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, స్థానిక ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### సంగం నూతన తాసిల్దార్ బి. రమాదేవి..



**సంగం. మేజర్ న్యూస్.** సంగం నూతన తహసీల్దార్ గా బి.రమాదేవి భాద్యతలు చేపట్టారు. ఉప ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల లో భాగంగా ఆమె ప్రకాశం జిల్లా నుండి సంగం తహసీల్దార్ గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సంతకం చేసి భాద్యతలు తీసుకున్నారు. సంగం తహసీల్దార్ గా ఉన్న నాగరాజు బాపట్ల కు బదిలీ అయ్యారు. భాద్యతలు చేపట్టిన తహసీల్దార్ కు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కుమార్, ఆర్ ఐ రాజనారాయణ, వీఆర్వో లు పాల్గొన్నారు. రి రావు కి వినతిపత్రంసమర్పించారు. తమకు సిమెంట్ ఇవ్వకుండా హౌసింగ్ అధికారులు ఆన్లైన్ లో ఇచ్చినట్లు చూపిస్తున్నారని తెలిపారు. కట్టిన నిర్మాణాలకు సక్రమంగా బిల్లులు పడటం లేదని తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా మా ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి నా మొర ఆలకించి గిరిజన మహిళ అయినా నాకు సిమెంట్ పిచ్చి న్యాయం చేయాలని ఆమె కోరుతుంది. నన్ను ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, టీడీపీ నాయకులు కాకు వెంకటేశ్వర్లు యాదవ్, విజయ కృష్ణా రెడ్డి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ ఇంటికి సిమెంటు ఇచ్చి ఆదుకోవయ్యా..

## గిరిజన యానాది మహిళ కన్నీటి పర్వం..



**సంగం. మేజర్ న్యూస్.** ఆత్మూరు శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి అన్నా జగనన్న ఇచ్చే కాలనీకి కాస్త సిమెంటు ఇచ్చి ఆదుకోవాలని ఓ గిరిజన యానాది మహిళ ఇండ్ల సంపూర్ణ విలేకరుల ముందు కన్నీటి పరమైంది. సోమవారం ఆమె తన బిడ్డలతో, వృద్ధురాలు అయిన తల్లితో సంగం హౌసింగ్ కార్యాలయానికి వచ్చి హౌసింగ్ ఏఈ , డి ఈ వద్ద మొర పెట్టుకున్నప్పటికీ న్యాయం జరగలేదనిఆమె ఆవేదనచెందింది. వివరాలులోకెళితే సంగం మండలం గాంధీ జన సంఘం గ్రామంలో ఆమె నివాసం ఉంటుంది. ఆ గిరిజన యానాది మహిళకు ప్రభుత్వం ఇస్తున్న జగనన్న కాలనీ మంజూరు అయింది. ఆమెకు అధికారులు పిసి ఇచ్చారు. ఆ గిరిజన మహిళకు బేస్మెంట్ లెవెల్ కట్టుకుంది. ఆ బేస్మెంట్ కు సంబంధించిన సిమెంట్ బస్తాలు ఇవ్వాలని అధికారులను కోరింది. అప్పటికే ఆ సిమెంట్ బస్తాలు రికార్డులలో విచ్చేసినట్టు చూపిస్తుంది. నేను సిమెంట్ బస్తాలు తీసుకోలేదు నా సిమెంటు ఏమైందని అధికారులను అడుగుగా సమాధానం లేదు. సిమెంట్ ఇవ్వండి అధికారులు చుట్టూ తిరిగిన మీ సిమెంట్ ఎప్పుడు ఇచ్చామని కాకి లెక్కలు చెప్పారు. ఆమె నాకు సిమెంట్ ఇవ్వలేదు ఎంతగా మొరపెట్టుకున్న అధికారుల దగ్గర సమాధానం కరువైంది. సోమవారం సంగం ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న జగనన్న కి చెబుదాం కార్యక్రమం లో టీడీపీ నాయకుల అధ్వర్యంలో హౌసింగ్ లబ్ధిదారులు ఎంపీడీవో శేషగిరి రావు కి వినతిపత్రంసమర్పించారు. తమకు సిమెంట్ ఇవ్వకుండా హౌసింగ్ అధికారులు ఆన్లైన్ లో ఇచ్చినట్లు చూపిస్తున్నారని తెలిపారు. కట్టిన నిర్మాణాలకు సక్రమంగా బిల్లులు పడటం లేదని తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా మా ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి నా మొర ఆలకించి గిరిజన మహిళ అయినా నాకు సిమెంట్ పిచ్చి న్యాయం చేయాలని ఆమె కోరుతుంది. నన్ను ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, టీడీపీ నాయకులు కాకు వెంకటేశ్వర్లు యాదవ్, విజయ కృష్ణా రెడ్డి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన విజ్ఞప్తులకు శాశ్వత పరిష్కారం

### - గూడూరు ఆర్డీవో

**గూడూరు, మేజర్ న్యూస్** స్పందనలో స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ సోమవారం అధికారులను ఆదేశించారు. సోమవారం గూడూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని స్పందన కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపి బాధితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. గూడూరు నియోజకవర్గంలో నలుమూలల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి వస్తుంటారన్నారు. అధికారులు బాధితుల సమస్యలు గుర్తించి వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులకు అర్థమయ్యే విధంగా పరిష్కార నివేదిక



పంపాలన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను తొందరగా క్లియర్ అయ్యేటట్లు చూడాలన్నారు. గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు. దార రాధా అనే మహిళ ఆర్డీవో కిరణ్ కుమార్ కు అర్జీ సమర్పిస్తూ గత రెండు సంవత్సరాలుగా పెన్షన్ కోసం అధికారులు చుట్టూ, కార్యాలయాలు చుట్టూ, సచివాలయం చుట్టూ ,తిరుగుతున్నానని స్పందించకపోగా, న్యాయం జరగడంలేదని ఆయనకు తెలియజేసింది. ఆయన వెంటనే స్పందిస్తూ సమంత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆమెకి న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** స్థానిక త్యాగరాజావీది లోని శ్రీ కళ్యాణవీరభద్రస్వామి దేవస్థానములో రెడ్ సంస్థ ఆధ్వర్యంలోఇన్నర్ వీల్ %ఃడ %ఆంధ్రమహిళా మండలి. సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర మహిళ మండలి గౌరవ అధ్యక్షురాలు %ణతీ% రోహినమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాత గా జయలక్ష్మి(లక్ష్మి దంత వైద్యశాల గూడూరు)%ఃడ%కోమల్లపుడి రమ 5000 నగదును అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణు వందన , స్నేహాలత గార్లు ఇంకా రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, మెదురు శ్రీనివాసఆచారి పాల్గొన్నారు.

### రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడండి.

గూడూరు రూరల్. మేజర్ న్యూస్. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను గెలిపించాలని ఆ పార్టీ గూడూరు నియోజకవర్గ నాయకులు పరిమళ వెంకటేశ్వర్లు తెలిపారు. గూడూరు పట్టణంలోని ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి, దుకాణాలకు వెళ్ళి కర పత్రాలు అందించారు. గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు, వ్యాపారులకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కర పత్రాలు అందించారు. అనంతరం పరిమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్, చంద్రబాబు పాలనతో ప్రజలు విసిగి పోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని తెలిపారు.

**CHANGE OF NAME**

I, PREM PREM LATA W/o DHARMENDRA KUMARI (Old Name) Bearing Passport No.J2230909 resident of D.No.17-2-148,Flat No.205,2 nd Floor,Oasis avenue,Near Barrackas Centre, Achari Street, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as

**PREM LATHA**
**W/o DHARMENDRA KUMAR JAIN**
(New Name)

**CHANGE OF NAME**

I, DHARMENDRA KUMARI S/o PARAS LALA PALRECHA (Old Name) resident of D.No. 17-2-148, Flat No.205, 2nd Floor, Oasis avenue, Near Barrackas Centre, Achari Street, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as

**DHARMENDRA KUMAR JAIN**
**S/o PARAS LALA PALRECHA**
(New Name)

## డాక్టర్ రామస్వామి వైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్స.




**కావలి మేజర్ న్యూస్:** డాక్టర్ రామస్వామి మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో మహిళకు అరుదైన శాస్త్ర చికిత్సను విజయవంతంగా డాక్టర్ రామస్వామి నిర్వహించారు. మహిళలకు మూడు సంవత్సరాల నుండి కుడి మోకాలు నొప్పితో బాధపడుతూ అనేక విధాలుగా ఇబ్బందులు పడుతుంది. అనంతరం ఆమె డాక్టర్ రామస్వామిని సంప్రదించుగా ఆమెకు డాక్టర్ ఎంఆర్ స్కాన్ తీసి మోకాలిలో కణిత ఉందని నిర్ధారించారు. దీనినే ఇక రేటింగ్ జైంట్ సెల్ ట్యూమర్ వ్యాధి అని అంటారని వారు తెలిపారు. ఆపరేషన్ చేసి తీసివేయాలని తెలిపారు. నాలుగో తేదీ ఆదివారం ఆమెకి ఆపరేషన్ చేసి కణితను తీసివేసి మోకాలి మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఇప్పుడు ఆ మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. మోకాలు నొప్పి నుంచి విముక్తి కావడంతో బంధుమిత్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్. రామస్వామి విజయవంతంగా ఆపరేషన్ చేయడంతో డాక్టర్ రామస్వామికి ఆ మహిళ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## కావలి టిడిపి పట్టణ అధ్యక్షునిగా గుత్తికొండ కిషోర్ నియామకం.



**కావలి మేజన్ న్యూస్:** తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కార్యకలాపాలు చురుగ్గా పాల్గొంటూ పార్టీ అధిష్టానానికి నాయకులకు లోబడి ఎక్కడ కూడా పార్టీ వ్యతిరేక కార్యకలాపం చేయకుండా సౌమ్యుడి, మంచి మనసున్న వ్యక్తి అయినా గుత్తికొండ కిషోర్ కు కావలి తెలుగుదేశం పార్టీ గుర్తించి పట్టణ అధ్యక్షునిగా నియామకం జరిగింది. గతంలో తెలుగుదేశం పార్టీ ఆయనకు కావలి ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇవ్వడం జరిగింది. పట్ట పట్టణ అధ్యక్షులుగా నియామకం కావడంతో కావలి పట్టణంలో ఉన్న ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు గుత్తికొండ కిషోర్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి నాకు పదవీ బాధ్యతలు అప్పజెప్పిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీకి లోబడి పనిచేస్తూ, పార్టీని బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తానని అలాగే రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.

## కావలి తాసిల్దారిగా బాధ్యతలు స్వీకరించిన కె. నగేష్



**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో 2024 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు బదిలీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కావలి పట్టణ నూతన తాసిల్దారుగా కె. నగేష్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో తాసిల్దారుగా పనిచేస్తున్న కే. మాధవరెడ్డి తోటపల్లి గూడూరుకి బదిలీ అయిన విషయంతెలిసినదే. అనంతరం సూర్య ప్రతినిధితో తాసిల్దారు కె. నగేష్ మాట్లాడుతూ, గతంలో ప్రకాశం జిల్లా ఉలవపాడు తాసిల్దారిగా పనిచేశానని అనంతరం పల్నాడు జిల్లాలోని ఈపూరు మండలంలో తాసిల్దార్ గా పనిచేస్తూ బదిలీపై కావలికి రావడం జరిగిందని తెలిపారు. కావలి పట్టణ ప్రజలకు పెండింగ్ లో ఉన్న పాస్ పుస్తకాలు మరియు మౌలికంగా విద్యార్థులకు కావలసిన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. అలాగే గతంలో పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను పరిణగలోకితీసుకొని కావలి ఆర్డిఓ సహకారంతో, తోటి సిబ్బంది పరిష్కరించేందుకు సహకరిస్తామని తెలిపారు.

# వార్డులో పర్యటించిన నూతన కమీషనర్, నాయకులు




### -ఇన్నాళ్ళకు బ్లీచింగ్ భాగ్యం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని 5వవార్డు పరిధిలో సోమవారం నూతనంగా ఇటీవలనే బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పర్యటించారు. 5వవార్డు కౌన్సిలర్ షేక్ మహబూబ్‌బాషా కోరికమేరకు కమీషనర్‌తోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్యయాదవ్, మొలబంటి రాజశేఖర్,పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ ఏయి జూపల్లి ప్రసాద్ తదితరులు పర్యటించారు. ఈవార్డులో పారిశుధ్యం, రహదారులు అత్యంత అధ్వాన్నంగా ఉన్నామని, పదేళ్ళుగా తాము ప్రాతినిధ్యం వహిస్తున్నా ఎలాంటి అభివృద్ధి చేసుకోలేకపోయామని, అంతర్గత రహదారులు, పారిశుధ్యం అత్యంత దయనీయంగా ఉందని మహబూబ్‌బాషా కమీషనర్‌కు వివరించారు. కమీషనర్ నిర్ణయంతో వెంటనే వార్డు పరిధిలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి బ్లీచింగ్ చల్లించారు. మొత్తం మీద నూతన కమీషనర్ చొరవతో ఈవార్డు ప్రజలు బ్లీచింగ్ భాగ్యానికి నోచుకున్నారు. రెండేళ్ళుగా బ్లీచింగ్ చల్లని, మలాథియాన్ పిచికారీ చేయని మున్సిపాలిటీగా గిన్నీస్‌రికార్డులకెక్కేలా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తుండేవారు. ఎట్టకేలకు బ్లీచింగ్ చల్లకానికి 5వవార్డునుండి శ్రీకారం చుట్టారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు నలిశెట్టి శ్రీనయ్య, ఖాదర్‌బాషా, ముతీవుర్, రిజ్వాన్, రహీమ్, అబ్దుల్లా, పూసల వెంకటరమణ, పుల్లయ్య, అశోక్‌రెడ్డి, షేక్ బాషా, మున్సిపల్ ఆర్ సయ్యద్ ఖాసిమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఎంపిడివోగా బాలాజీనాయక్ బాధ్యతలస్వీకరణ

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.బాలాజీనాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల దృష్ట్యా ఎంపిడివోలను ఇతర జిల్లాలకు నియమించే ప్రక్రియలో భాగంగా ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. చిత్తూరు జిల్లానుండి నెల్లూరు జిల్లాకు బదిలీఅయిన బి.బాలాజీనాయక్‌ను ఆత్మకూరు ఎంపిడివోగా నియమించగా ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు.



# ఆత్మకూరుపట్టణంలోకి అన్ని డిపోల బస్సులు నడపాలి



### -సిపిఎం వినతిపత్రం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని వివిధ జిల్లాలనుండి, మన జిల్లాలోని ఇతర డిపోలనుండి జాతీయరహదారిపై బైపాస్‌లుగా వెళుతుండడం ప్రజలకు అత్యంత అసౌకర్యంగా, ఇబ్బందికరంగా ఉందని, అన్ని బస్సులను ఆత్మకూరు పట్టణంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సిపిఎం నాయకులు కోరారు. సోమవారం వారు స్థానిక ఆర్టీసీ డిపోమేనేజర్ కరిమున్నీసాబేగమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై అనాదిగా అధికారులకు విన్నవిస్తున్నా ఏమాత్రం చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మకూరు నియోజకవర్గ, రెవిన్యూడివిజన్,మున్సిపల్ కేంద్రంగా ఉందని, ప్రయాణీకులు అధికంగా ఉంటారని, చెన్నై,బెంగుళూరు, హైదరాబాదు తదితర నగరాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు, ఉపాధి పొందుతుండేవారు అధికంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. రాత్రివేళ్ళ కడప,కర్నూలు, గుంతకల్,అనంతపురం, మంత్రాలయం తదితర డిపోల బస్సులు బైపాస్‌లుగా నెల్లూరుపాళెంనుండే వెళుతుంటాయని, మనజిల్లాలోని నెల్లూరు, ఉదయగిరి, వాకాడు తదితర డిపోల బస్సులు కూడా ఆత్మకూరు పట్టణంలోకి నడపనందున ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందిపడుతుంటారని, ఒంటరిగా విద్యార్థినిలు, మహిళలు అక్కడ దిగిన సమయంలో ఆటోలు కూడా ఉండడంలేదని, దాంతో తీవ్ర ఆందోళను గురవుతున్నారని వారు పేర్కొన్నారు. ఇంతటి ఆందోళనకర, అసౌకర్య, ఇబ్బందికర పరిస్థితులను పట్టించుకొనకపోతుండడం అత్యంత విచారకరమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా పట్టణంలోకి అన్నీ బస్సులు వచ్చివెళ్ళేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆత్మకూరు డిపోలో కాలంచెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటుచేయాలని, దూరప్రాంతాలకు అవసరమైన బస్సులు నడపాలని, ఆత్మకూరు డిపో ఆదాయాన్ని పెంచి రీజన్‌లో ప్రథమస్థానంలో ఉంచాలని వారు కోరారు. అన్నీ బస్సులను ఆత్మకూరు పట్టణంలోనికి వచ్చేలా నడపకుంటే తాము ఆందోళనాకార్యక్రమానికి పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు , అనుబంధ సంఘాల నాయకులు కె.డేవిడ్‌రాజు, షేక్ సంధాని, పి.కృష్ణమోహన్, వాగాల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ ఎమ్మార్వోగా జి.వి.సుబ్బారెడ్డి

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్** నెల్లూరు రూరల్ మండల నూతన ఎమ్మార్వో గా సుబ్బారెడ్డి సోమవారం మండల కార్యాలయం నందు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అద్దంకి మండల ఎమ్మార్వో గా బాధ్యతలు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై నెల్లూరు రూరల్ నందు బాధ్యతలు చేపట్టానన్నారు. మండల అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కార్యాలయ సిబ్బంది తదితరులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.



## పాతపెన్షన్ పునరుద్ధరించాలి ... ఓట్ ఫార్ ఓపిఎస్....



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులకు పాతపెన్షన్‌ను పునరుద్ధరించాలన్న దశలవారీ పోరాటంలో భాగంగా సోమవారం ఆత్మకూరులో యుటిఎఫ్ ప్రాంతీయకార్యాలయంలో " ఓట్ ఫార్ ఓపిఎస్" పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎవరైతే సిపిఎస్, జిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ (పాతపెన్షన్ విధానం) అమలుచేస్తామంటారో వారికే మా ఓట్లు అంటూ ప్రతిజ్ఞ చేశామన్నారు. ఈకార్యక్రమంలో కొనసాగింపుగా పోస్ట్‌కార్డుల ద్వారా కూడా తమ విన్నపాన్ని తెలియజేస్తామన్నారు. అన్ని రాజకీయపార్టీలకు చెందిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు వినతిపత్రాలు అందజేస్తామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.గంగాధరం, నాయకులు శివప్రసాదరావు, ఆత్మకూరు మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.మోహనరావు, ఎస్.కె.ఖాదర్‌బాషా, మర్రిపాడు మండల కార్యదర్శి సుధాకర్, అనంతసాగరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకుడు కె.పెంచలయ్య, ఇతర ప్రముఖ నాయకులు హెచ్.హరికృష్ణ, పి.ఎస్.మస్తాన్, షేక్ కాలేషా, కె.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మైదానాలు, స్థలాలు లేక ఆటలు,క్రీడలకు ప్రోత్సాహం కరువు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని గ్రామాల్లో సరైన ఆటస్థల మైదానాలు లేకపోవడం, ఉన్నచోట కంపచెట్లతో నిండి ఉంటుండడంతో ఆటలు, క్రీడలకు ప్రోత్సాహం కరువైందని పలువురు యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏదేని క్రీడాపోటీల సమయంలో మాత్రం ఆటలు,క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు తమవంతుగా కృషి చేస్తామని చెబుతుంటారు. మళ్ళీ ఆ విషయం గురించి ఎక్కడైనా ప్రస్తావించడం కానీ, ప్రయత్నించిన దాఖలాలు కానరావు. ఆత్మకూరు పట్టణం విస్తరించాక ఎక్కడైనా యువత ఆటలాడుకోవాలంటూ కేవలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆటమైదానం తప్ప మరెద్దా లేదు. ఈ మైదానం ఆటలు, క్రీడలు, వాకింగ్, సభలు, సమావేశాలు తదితరాలన్నింటికి వినియోగించుకుంటుంటారు. ఇది తప్ప మిగతా ప్రభుత్వ, ప్రవేటు ఉన్నత పాఠశాలలకుగాని, కాలేజీలకుగాని ఆటస్థల మైదానాలు లేవు. ఉన్నా ఆటలాడించే పరిస్థితి కూడా లేనట్లుంది. గ్రామాల్లో కూడా ఎక్కడైనా కాసింత జాగా కన్పిస్తే యువత అక్కడ చెట్టుపుట్టల మధ్య క్రికెట్ ఆడుతూ కన్పిస్తుంటారు. గతంలో ఆత్మకూరులో క్రీడామైదానం నిర్మాణానికి దాదాపు 1కోటి రూపాయలు కేటాయించగా చాలా కాలం పనులు ప్రారంభించకపోగా ఎట్టకేలకు బైపాస్‌రోడ్డు ఏరియాలో పనులు చేపట్టి కొంతమేరకు జరిగి అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నిధులు విడుదల కానందున ఈపనులు నిలిచిపోయాయని చెబుతున్నారు. ఆటలు, క్రీడలు బహుళప్రయోజనకరం, వాటిని తప్పకుండా ప్రోత్సహిస్తాం అని ఆత్మకూరులో చిన్నా,పెద్దా నాయకులు చెబుతుంటారే కానీ అలాంటి ప్రయత్నాలు చేసిన దాఖలాలు మాత్రం శూన్యం. గతంలో ఆర్థికశాఖామంత్రిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి చొరవతో అప్పట్లో స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కానీ ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయనందున పనులు నిలిచిపోయాయని చెబుతున్నారు. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.

# ప్రతి సోమవారం కలెక్టరేట్లో సేంద్రీయ కూరగాయల విక్రయం

### - డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి

**నెల్లూరు, (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్**నెల్లూరు కలెక్టరేట్లో ప్రతి సోమవారం సేంద్రియ కూరగాయలను విక్రయించనున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివరెడ్డి తెలిపారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్లో సేంద్రియ కూరగాయల స్టాల్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ కలెక్టరేట్లో సోమవారం జరుగుతున్న స్పందన కార్యక్రమానికి జిల్లా నలమూలల నుంచి ప్రజలు వస్తుంటారని, వీరందరికీ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన నాణ్యమైన కూరగాయలను విక్రయించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఎటువంటి రసాయనిక మందులు లేకుండా సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను ప్రతి సోమవారం విక్రయించడం ద్వారా ప్రజల్లో సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కలుగుతుందన్నారు. పొదుపు సంఘాల్లోని మహిళలు ఈ వ్యాపారాన్ని



ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసే సేంద్రియ కూరగాయలను కొనుగోలు చేయాలని, మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించే సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఆయన కోరారు.

# ఫస్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పూర్తి చేస్తా

### దోమలు లేని నెల్లూరు సిటీగా మారుస్తా

### 2024లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే

### ఇక నుంచి ప్రజలందరికి సుపరిపాలనే

### మాజీ మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు మేజర్ న్యూస్:** 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,ఫస్ట్ నెల్లూరుసిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తి చేసి,దోమలు అన్న మాట లేకుండా చేసి చూపిస్తానని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. నెల్లూరు నగరం 16వ డివిజన్ సాయిబాబా గుడి చిల్డ్రన్ పార్క్ తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి నారాయణ పాల్గొని పర్యటించారు. ముందుగా...నారాయణకి డివిజన్ లోని తెలుగు తమ్ముళ్లు, ప్రజలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్లో ప్రతీ ఇంటికి...ప్రతీ షాపుకెళ్లి... 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ – జనసేన అభ్యర్థులకు అండగా నిలవాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. అనంతరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో పర్యటించి వారి సమస్యలపై అవగాహన చేసుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా నగరంలో వ్యాపారస్తులు పలు సమస్యలతో చాలా సఫర్ అవుతున్నారని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు వ్యాపారస్తులందరూ ఎంతో స్వేచ్ఛగా,ప్రశాంతమైన వాతావరణంలో వ్యాపారాలు చేసుకునే వారని ఆయన గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ఏ పని చేయాలన్నా,నాయకుల వద్ద పర్మిషన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాపారస్తులే చెబుతుండడం బాధాకరమన్నారు. ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అని ఓటు తీసుకున్నారు సార్,ఇప్పుడు అడ్రస్ లేరు సార్ అంటూ నిరుపేదలు తమ బాధను చెబుతున్నారన్నారు. ఈ డివిజన్లో పలు రకాల సమస్యలు ఉన్నాయని,వాటన్నింటిని అవగాహన చేసుకోవడం కోసమే,పర్యటిస్తున్నానని చెప్పారు. 2014లో నేను ఎవరిని ఓటు వేయమని అడగ లేదని,తెలుగుదేశం పార్టీని నేను చేసిన సేవలను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నన్ను కేబినెట్ లోకి తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. నెల్లూరులో పుట్టి పెరిగాను కాబట్టే,బాధ్యతగా చేశానన్నారు,నెల్లూరుని స్మార్ట్ చేసేందుకు కావాల్సినవన్నీ తీసుకురావడం జరిగిందన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో నెల్లూరు నగరం 90 శాతం అభివృద్ధి జరిగిందని,ఎలక్షన్ కోడ్ రావడంతో,మిగిలిన పది శాతం ఆగిపోయిందని గుర్తు చేశారు. అది కూడా పూర్తయి ఉంటే,నెల్లూరునగరం స్మార్ట్ సిటీగా మారిపోయేదని చెప్పారు. స్మార్ట్ సిటీగా మారాలంటే, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఉండాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా జీవించాలన్నా,దోమలు లేని నగరంగాతీర్చిదిద్దాలన్నా,అందుకు ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ తేవాలన్నారు. కాలువల్లో పూడికలు తీసినా,లేక ఫాగింగ్ చేసినా,దోమల నివారణకు శాశ్వత పరిష్కారం కాదన్నారు. డెవలప్ అయిన అన్నీ దేశాల్లో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఉంటుందని, అందుకనే అక్కడ దోమలు అన్న మాటే ఉండదన్నారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ చివరిలో ఆగిపోయిందని,దానిని ఈ వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. నేను అధికారంలోకి రాగానే,ఫస్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పూర్తి చేసి...దోమలు లేని నెల్లూరు సిటీగా మారుస్తానని ఆయన హామీ ఇచ్చారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, రాగానే ప్రజలందరికి సుపరిపాలన అందిస్తామని చెప్పారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ,నారాయణ ఏ డివిజన్ కెళ్లినా, ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. మాజీ మంత్రి అనిల్‌పై మరో సారి విమర్శలు చేశారు. అంతా నేనే చేశానని అనీల్ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నగరంలో విపరీతంగా దోమలు పెరిగి పోయాయని,ప్రజలు అల్లాడి పోతున్నారన్నారు. దానికి నివారణ వైసీపీ నాయకులు చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. అదే నారాయణ తీసుకువచ్చిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తి చేసి ఉంటే,ఈ రోజు దోమలు లేని నెల్లూరు సిటీగా ఉండేదన్నారు. ఆ సిస్టమ్ ని కూడా ఈ ఎమ్మెల్యే పూర్తి చేయకుండా వదిలేశాడని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో నారాయణ లక్ష మెజారిటీతో విజయం సాధించడం తథ్యమన్నారు. నెల్లూరులో ఏవైతే పెండింగ్‌లో ఉన్నాయో,వాటన్నింటిని అధికారంలోకి రాగానే పూర్తి చేసే బాధ్యతను నారాయణ తీసుకుంటారని ప్రజలకి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, 16వ డివిజన్ అధ్యక్షుడు పెనుబర్తి సాయిరాం,వైస్ ప్రెసిడెంట్ మస్తానయ్య, జనరల్ సెక్రటరీ మురళి మోహన్,యూనిట్ ఇంచార్జి కేవీ రెడ్డి,షేక్ హనీఫ్, బూత్ కన్వీనర్ ఆనంద్,రాజు, రాజేంద్ర సింగ్,రవి కుమార్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోగోలు నూతన తహశీల్దార్ గా ఏం. క్షమరాణి.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం తహశీల్దార్ గా ఏం. క్షమరాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ సాధారణ బదిలీలలో భాగంగా గుంటూరు నుండి బదిలీ అయి బోగోలు మండలం కు బదిలీ అయ్యారు.

# యువత భవిష్యత్తే చంద్రబాబు లక్ష్యం.తెలుగు దేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం.

**ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం.జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలతో రాష్ట్రం తిరోగమనం.**

**వైకాపా పాలనలో పేదలు, సామాన్యుల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి.**

**తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించండి.**

**సువర్ణ పాలనకు మద్దతివ్వండి.**

**ఈశ్వరవాకలో ఇంటింటి ప్రచారంలో తెదేపా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు.**



**చిట్టమూరు మేజర్ న్యూస్** రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువత భవిష్యత్ బాగు పడాలన్నా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం చిట్టమూరు మండలం ఈశ్వర వాకలో గూడూరు నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి గుండు బోయిన కస్తూరయ్య,జిల్లా రైతు కార్యదర్శి మారంరెడ్డి జనార్దన్ రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తెలుగు దేశం,బాబు షూరిటీ– భవిష్యత్తు గ్యారెంటీ లపై ప్రచారం నిర్వహించారు.మినీ మేనిఫెస్టోపై ఇంటింట ప్రచారం నిర్వహించి,కర పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధిని గాలికి వదిలి,అరాచక పాలన కొనసాగించిన జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో తిరోగమనం పాలయిందన్నారు.సామాన్యులు,పేదల జీవన ప్రమాణాలు దెబ్బతిని బతుకులు భారంగా మారాయన్నారు.వైఫల్యాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తున్న ప్రభుత్వంపై యువత చైతన్యంతో ఆలోచన చేసి,నిర్ణయం తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తెరగాలన్నారు. సామాన్య,పేద,మధ్యతరగతి,యువత,రైతాంగం,అన్నివర్గాల నుండి విశేష స్పందన రావడంతో నాయకులు,కార్య కర్తల్లో జోష్ నిండగా రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం నిర్వహించారు.యువత బంగారు భవిష్యత్తు,రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్న ఆయన సువర్ణ పాలనకు 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు,అరవ పాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,సిహెచ్ మురళీధర్,కల్లూరు మణి,ఎన్ అంకబాబు,ఎల్లసిరి నాగార్జున,మీజూరు నాగరాజు, స్థానిక నాయకులు పుల్లయ్య, నరేంద్ర,హనుమంతు,గణపతి, ఉదయ్,సునీల్ లతో పాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓట్ ఫర్ ఓపిఎస్ గోడపత్రిక ఆవిష్కరణ



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏ.ఎస్ పేట మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓట్ ఫర్ ఓ.పి.ఎస్,గోడపత్రికలను యుటిఎఫ్ సభ్యులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యు.టి.ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు మాట తప్పారని అన్నారు. అలాగే రాబోయే ఎన్నికలలో ఏ పార్టీ అయితే పాత పెన్షన్, పునరుద్ధరిస్తామనీ హామీ ఇచ్చి మేనిఫెస్టోలో చేర్చిన వారికే మా ఓటు అనే నినాదంతో యూటీఎఫ్,ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఓ.పి.ఎస్ గోడపత్రికలను ఆవిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ మల్లికార్జునరావు, మండల అధ్యక్షులు కే.వి.వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి కాజా రహమతుల్లా, గౌరవ అధ్యక్షులు జిలాని పాషా, సీనియర్ కార్యకర్తలు,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## వంజీవాక సచివాలయం ప్రారంభోత్సవం

**సొంత నిధులతో సచివాలయాన్ని నిర్మించిన చిల్లకూరు దశరథ రామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు -పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి**

**రాష్ట్రంలో నడుస్తున్నది పేదల ప్రభుత్వమే - మేరుగ మురళీధర్**

**నాడు - నేడు ద్వారా పేదలకు కార్పొరేట్ విద్య వైద్యం- కొడవలూరు భక్తవత్సల రెడ్డి**

**కోట,మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండల పరిధిలోని వంజివాక గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి పేర్నెటి శ్యాంప్రసాద్ రెడ్డి, శాసనమండలి సభ్యులు మేరుగ మురళీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పెద్దలు చిల్లకూరు దశరథరామిరెడ్డి కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో వారి తల్లిదండ్రుల కీ.శే చిల్లకూరు రామసుబ్బారెడ్డి, శ్రీమతి సుశీలమ్మ గార్ల జ్ఞాపకార్థం అత్యంత సుందరంగా వంజివాక గ్రామ సచివాలయాన్ని నిర్మించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు..వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆభగవంతున్నికోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమం ద్వారా కోట, వాకాడు ,చిట్టమూరు మండలాల నాయకులను దశరథ రామిరెడ్డిఒకే వేదిక మీదకు తీసుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ప్రభుత్వమే నడుస్తుందని ... అనేక సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే చేర్చిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలను అక్కున చేర్చుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబు నాయుడు జన్మభూమి కమిటీలతో ప్రజలను మోసం చేస్తే నేడు జగన్మోహన్ రెడ్డి కుల ,మత, ప్రాంత ,పార్టీలకు అతీతంగా విద్య, వైద్యం, సంక్షేమం అందిస్తున్నారన్నారు. వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను, ఆసుపత్రులను మెరుగుపరిచి ధనికులకు దీటుగా విద్య, వైద్యం పేదలకు అందిస్తున్న గొప్ప ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో మనకు దొరకడం మన అదృష్టం ,గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు దశరథ రామిరెడ్డి ,ఎంపీపీ దాసరి అంజమ్మ, మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి దాసరి కోటయ్య, సర్పంచ్ అంకమ్మ ,ఎంపీటీసీ ఎంబేటి శశి, ఈశ్వర్ రెడ్డి,ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, చెంచు రాఘవరెడ్డి రాజగోపాల్ రెడ్డి , వైసిపి యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, నేదురుమల్లి హరిచంద్ర రెడ్డి ,ఎంపీటీసీ మొబిన్, పంచాయతీ సెక్రెటరీ రియాజుద్దీన్, సచివాలయసిబ్బంది ,వాలంటీర్లు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత. కమిషనర్ వెంకటేశ్వర్లు.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.**గూడూరు పట్టణ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్థానిక టవర్ క్లాక్ సెంటర్ నందు ఉన్న దుకాణ సముదాయాలు ముందు ఉన్న కాలవలు చెత్తాచెదారంతో నిండిపోయి మురుగునీరు చేరుకుంది. సోమవారం ఉదయం కమిషనర్ పట్టణంలోని అన్ని వార్డులను పరిశీలించారు. ఈ పరిశ్రమలో భాగంగా స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద దుకాణ సముదాయాల ముందు కాలువల్లో ఉన్న పూడికను సిబ్బందితో తీయించే పనులను ప్రత్యక్షంగా దగ్గరుండి చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలువలపై అక్రమ కట్టడాలు చేపట్టి మురుగునీరు ప్రవహించకుండా ఉండటం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. అక్రమ కట్టడాలు ఉన్నట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాశం అభ్యర్థత్వాన్ని ప్రకటించడంతో టిడిపి శ్రేణులలో ఆనందోత్సవాలు.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.**గూడూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పాశం సునీల్ కుమార్ పేరును అధిష్టానం ఖరారు చేసిందన్న సమాచారంతో పట్టణంలోని గడియారం స్థంభం మరియు పార్టీ కార్యాలయం వద్ద అభిమానులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీకి చెందిన నాయకులు పలువురు టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శాలువాలతో సత్కరించారు.కార్యాలయంలో నాయకులు,కార్యకర్తలతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ.గత టిడిపి ప్రభుత్వంలో తప్ప వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడిని గెలిపించుకోవాలనే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంబరాల్లో నాయకులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య,రహీం, మస్తాన్ నాయుడు, శివకుమార్, ఇశ్రాయిల్ కుమార్, వెంకటేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరు తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.వి.కృష్ణారెడ్డి

**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండల తహసిల్దారుగా ఎం వి కృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలోని పెద్ద ఆరవీడు మండల తహసిల్దారిగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రెవెన్యూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీదారులు నేరుగా వచ్చి కలవాలని ఆయన సూచించారు. ఎన్నికల నిర్వహణ బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు. అదేవిధంగా కిందిస్థాయి సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తరచూ వినియోగదారులను కార్యాలయం చుట్టూ తిరిగే పని లేకుండా చేస్తానని సూచించారు.

# దాతల సహకారంతో మెట్టు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ.







**చిట్టమూరు మేజర్ న్యూస్** 10వ తరగతి విద్యార్థులకు ఏటా దాతలు ద్వారా అందిస్తోన్న పౌష్టికాహారాన్ని చిట్టమూరు మండలం మెట్టు ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.సోమవారం స్థానిక ప్రధానోపాధ్యాయులు పార్థసారథి,స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. దాతలు ద్వారా సేకరించిన సుమారు 40వేల రూపాయల నగదుతో నిత్యం విద్యార్థులకు పరీక్షా కాలంలో అల్పాహారం అందిస్తున్నామన్నారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించేందుకు స్టడీ అవర్స్ లో అల్పాహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్,డి శ్రీనివాసులు, ఎస్ కె ఖాదర్ షరీఫ్, బాలచంద్ర, సుధాకర్, శివకుమార్, ధనుంజయులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను నిలిపివేసిన పోలీస్ యంత్రాంగం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పరిధిలోని మాధవ్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో నిర్మాణం చేపట్టిన వాటర్ ప్లాంట్ పనులను వింజమూరు ఎస్సై సిహెచ్ కోటిరెడ్డి తన సిబ్బందితో కలిసి సోమవారం నిలిపివేయాల్సిందిగా నిర్మాణ నిర్వాహకులకు తెలియజేశారు గతంలో మాధవ నగర్ లో నీడ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఎస్సీ కాలనీ వాసులు వింజమూరులోని వైయస్సార్సీపి నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డిని ఆర్థిక సహాయం కోరగా గ్రామస్తుల వినతి మేరకు సుబ్బారెడ్డి తన సొంత నిధులను గ్రామస్తులకు అందించి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవలసిందిగా తెలిపారు దాంతో కాలనీవాసులు నిర్మాణ పనులు చేపట్టి చేస్తున్న క్రమంలో పోలీసులు నిర్మాణ పనులు ఆఫ్ చేయాలని సూచించడంతో పనులను నిర్వాహకులు తాత్కాలికంగా నిలిపివేశారు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కేవలం మేము ఎస్సీ ఎస్టీలమని ఉద్దేశంతో కొంతమంది రాజకీయ నాయకుల మాటలను అధికార పార్టీ నేత పరిగణలోకి తీసుకొని వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను పోలీసులతో నిలిపి వేయించారని ఇది బాధాకరమని వారు అన్నారు దళిత గిరిజనులు దళిత గిరిజనులు శుద్ధ జలాన్ని తాగేందుకు అర్హులు కాదా అంటూ ప్రశ్నించారు వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులు నిలిపివేస్తే దళిత సంఘం నేతలతో కలిసి త్వరలో ఉద్యమం చేపడతామని వారు తెలిపారు

# కోట తహసీల్దారుగా డి నాగరాజారావు

**కోట, మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండల తహసిల్దార్ గా డి నాగరాజారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా వేమూరు మండలం లో విధులు నిర్వహిస్తూ కోట తాసిల్దారుగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ డి నాగరాజారావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ,అధికారులు ,పాత్రికేయులు, కార్యాలయసిబ్బంది ,ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ కు డిటి మల్లికార్జునరావు, సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్, వీఆర్వోలు ,విఆర్ఏలు కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ కు అభినందనలు తెలియజేశారు.



# స్పందన వినతులను సకాలంలో పరిష్కరించాలి.

## అధికారులకు తహసిల్దార్ ఎం రాజేంద్ర ఆదేశం.

**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని నాయుడుపేట తాసిల్దార్ ఎం రాజేంద్ర సచివాలయ అధికారులకు సూచించారు. నాయుడుపేట తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంనిర్వహించారు. పుదూరు గ్రామానికి చెందిన మహిళలు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ తహసిల్దార్ రాజేంద్ర కు అనంత పత్రాలు



అందజేశారు.స్పందన కార్యక్రమంలో అర్జీలను త్వరతగతిన పరిష్కరించాలని సచివాలయం అధికారులకు తహసిల్దార్ రాజేంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, సీనియర్ వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ బాధ్యతల స్వీకరణ



**ఉదయగిరి మేజర్ న్యూస్.**సాధారణ ఎన్నికల లో భాగంగా ఉదయగిరి తాసిల్దార్ గా కే . నెహ్రూ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బాపట్ల జిల్లా నిజాంపట్నం నుండి బదిలీపై ఉదయగిరి తాసిల్దార్ గా విధులు చేపట్టారు. అనంతరం వీఆర్వోలు ఎలక్షన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు రెవెన్యూ సంస్థలపై ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం చూపుతామన్నారు.

## ఓట్ ఫర్ ఓ పి ఎస్ పోస్టర్ల ఆవిష్కరణ.



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు గాజులపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఓ పి ఎస్ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయ కార్యకర్తలు, %జూూ% ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుపతయ్య, రాష్ట్ర కౌన్సిలర్ చంద్రశేకర్ రెడ్డి, %ఖీఔఖీ% కన్వీనర్ నాయబ్ బాష, అధ్యక్షులు %బూఎ% హనీఫ్,ప్రధాన కార్యదర్శి ఫణి రాజు, సుబ్బారెడ్డి, దుర్గాప్రసాద్, వెంకట్ రెడ్డి రామకృష్ణ విజయ్ బాబు జి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేట తహసిల్దారుగా కె రవికుమార్ బాధ్యతలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండల తహసీల్దార్ గా కే.రవి కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న తాసిల్దార్ లక్ష్మీనరసింహం,ఎన్నికల బదిలీల్లో పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు.గుంటూరు జిల్లా నుండి రవికుమార్,ఈ ప్రాంతానికి నూతన తాసిల్దారుగా వచ్చారు.ఆ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తహసీల్దార్ ను ఆర్ ఐ, రవితేజ, రెవిన్యూ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి సాలువా కప్పి సన్మానించారు.బాధ్యతల స్వీకరించిన అనంతరం ఆయన స్థానికంగా ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఖజా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గాను దర్శించుకున్నారు.నూతన తహసిల్దార్,ను దర్గా ఈవో షేక్.మొహమ్మద్ హుస్సేన్, సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలకు రెవిన్యూ పరంగా ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పెంచలయ్య, జూనియర్ అసిస్టెంట్ మహీధర్, వీఆర్వోలు మీరావలి, గణేష్, మనోహర్, రమణయ్య, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# ఎంజిబి మాల్ లో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం - నిర్వహించిన మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్





**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ప్రపంచంలోని అతి పెద్ద సవాళ్లలో క్యాన్సర్ వ్యాధి ఒకటిగా నిలుస్తుందని, దాని నివారణకు మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అంకితభావంతో కృషి చేస్తుందని నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు భార్గవ రెడ్డి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఆదివారం నెల్లూరు ఎంజిబి మాల్ లో వినూత్న పద్ధతిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాల్ కు వచ్చిన ప్రజలకు అర్థమయ్యే విధంగా క్యాన్సర్ నివారణ పద్ధతులు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా క్యాన్సర్ నుండి ఎలా బయటపడాలనే విషయాలను ప్రజలకు వివరించారు. ముందుగా మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు భార్గవ రెడ్డి, మెడికవర్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ఆరంభించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ ఫ్రీ స్క్రీనింగ్ పోస్టర్ ను క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు ఆవిష్కరించారు. అనంతరం ప్రజలతో వైద్యులు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా క్యాన్సర్ మరియు నివారణ పద్ధతులపై ప్రజలు అడిగిన పలు సందేహాలను వైద్యులు నివృత్తి చేశారు. అలాగే క్యాన్సర్ థీమ్ తో హాస్పిటల్ నర్సింగ్ విభాగం మహిళా సిబ్బంది ఫ్యాషన్ షో నిర్వహించారు. ఈ ఫ్యాషన్ షో ద్వారా వివిధ రకాల క్యాన్సర్ రోగాలను ప్రజలకు వివరించారు. మరో వైపు విజయ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శలు ఇస్తూ క్యాన్సర్ నివారణ పద్ధతులను తెలియజేశారు. చివరగా మెడికవర్ అన్నీ విభాగాల అధిపతులు, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది ఫ్లాష్ మాబ్ నిర్వహించి ప్రజలను ఉత్తేజ పరిచారు. ఆద్యంతం ఆకట్టుకున్న ఈ కార్యక్రమాలు మొత్తం క్యాన్సర్ పై అవగాహన, క్యాన్సర్ నివారణ పద్ధతులు, మెడికవర్ లో క్యాన్సర్ కు అందుబాటులో ఉన్న వైద్య సేవలను తెలియజేసే విధంగా సాగాయి. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఎంజిబి మాల్ యాజమాన్యానికి, రాజు ప్రొవిజన్స్ అండ్ డ్రై ఫ్రూట్స్ యజమాని నాగరాజుకు, సోషల్ మీడియా ప్రమోటింగ్ సంస్థ నెల్లూరియన్స్ వారికి మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు భార్గవ రెడ్డి ధన్యవాదాలు తెలియజేసి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు భార్గవ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో తాము నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. ప్రపంచంలోని అతి పెద్ద సవాళ్లలో క్యాన్సర్ కూడా ఒకటని తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, దాన్ని నివారించేందుకు మెడికవర్ సంస్థ కృతనిశ్చయంతో ముందుకెళుతుందని పేర్కొన్నారు. మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ద్వారా క్యాన్సర్ రోగులకు బాసటగా నిలుస్తూ అతి తక్కువ ఫీజులతోనే ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందిస్తూ వారికి పునర్ జీవితాన్ని అందిస్తున్నామని బింధు భార్గవ రెడ్డి తెలియజేశారు. అలాగే మెడికవర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందుస్తు జాగ్రత్తలపై కూడా ప్రజలకు ఎక్కువగా అవగాహన కూడా కల్పిస్తున్నామని చెప్పారు. క్యాన్సర్ నివారణలో భాగంగా తన సొంత జిల్లా అయిన నెల్లూరులో క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ను స్థాపించి, క్యాన్సర్ పై పోరులో తమను బాగస్వామ్యులను చేసి ప్రోత్సహిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఛైర్మెన్ డాక్టర్ అనీల్ కృష్ణారెడ్డికి, హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికృష్ణ, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ డెండ్కూలర్, రీజనల్ డైరెక్టర్ పద్మజ, వైస్ - ప్రెసిడెంట్ మహేష్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు డాక్టర్ జి. రంగరామన్, డాక్టర్ ఎస్. అవినాష్, డాక్టర్ ఎన్. శ్రీవిద్య, డాక్టర్ కె. శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ ఆర్. ప్రియ, డాక్టర్ జి. నవీన్ రెడ్డి, డాక్టర్ నవనీత్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# "సూర్య" వార్తకు స్పందించిన విద్యుత్ శాఖ ఎస్.





### "సూర్య" వార్తకు స్పందించిన విద్యుత్ శాఖ ఎస్. ఈ

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో క్రిస్టియన్ పేట మొదటి లైన్ లో ఒక వైద్యశాల ముందు ఏర్పాటుచేసిన విద్యుత్ సమము అక్కడ పాదాచారులకు మరియు గృహాల్లో నివసిస్తున్న ప్రజలకు అనేక ఇబ్బందులు ఉందని ప్రజలు "సూర్య" ప్రతినిధికి తెలపగా అక్కడ జరుగుతున్న పనులు విషయమై విద్యుత్ శాఖ సీనియర్ ఇంజనీర్ కి "సూర్య" ప్రతినిధి తెలపడంతో వెంటనే అక్కడ పనులు నిలిపి వేయడం జరిగింది. అనంతరం కావలి పట్టణ విద్యుత్ శాఖ డి .ఈ సహకారంతో టౌన్ ఎ.ఇ వసంతరావు అక్కడ విద్యుత్ స్తంభము పక్కా గృహాలకు మరియు ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా నిర్మించడం జరిగింది. కావలి పట్టణ ప్రజలు విద్యుత్ శాఖ వారికి మరియు "సూర్య" ప్రతినిధికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆసరా చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కిలివేటీ

## సీఎం జగన్ ఫోటోకి

## పాలాభిషేకం చేసిన మహిళలు









**తడ మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న వైయస్సార్ ఆసరా చెక్కులను సోమవారం స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా ఎం కే ఎం ఫంక్షన్ హాల్ నందు సూళ్లూరుపేట పట్టణ మరియు మండలంకు సంబంధించిన పొదుపు సంఘాల మహిళలకు నాలుగవ విడత చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోకు మహిళలు పాలాభిషేకం చేశారు ఎమ్మెల్యే కిలివేటిసంజీవయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూమహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని,అక్క చెల్లెమ్మల ఆర్థి కంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగో విడత ఆసరా నిధులు మంజూరు చేశారని తెలిపారు.రాష్ట్రంలో జరుగుతున్న సువర్ణ పాలనను చూసి ఓర్వలేని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పచ్చ మీడియా దుష్ప్రచారం చేస్తున్నట్లు మండిపడ్డారు.చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు లోకేష్ బాబు ఎక్కడ ఉంటే అక్కడ వర్షాలు కురవక కరువు తాండవిస్తుందని ఇది జగమెరిగిన సత్యం అన్నారు.అదే వైయస్సార్ వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సకాలంలో వర్షాలు కురవడంతో పాటు పాడిపంటలు సక్రమంగా పండి రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కామిరెడ్డి ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు